నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 10.30 వరకు కళింగ ఫంక్షన్ హాల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 11 గంటల నుంచి 11.45 వరకు వేమిరెడ్డి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 వరకు గ్రీన్ బంజారా కాలనీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3 గంటల వరకు కనకదుర్గ టెంపుల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. సాయంత్రం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు ఎన్‌బీటీ నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.


ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి మందులు అందజేస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఖైరతాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మురికివాడ బస్తీ అయిన ఖైరతాబాద్ మహాభారత్‌నగర్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్, జనహిత సేవా ట్రస్ట్, శివశక్తి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. సుమారు 75 మంది మహిళలకు హీమోగ్లోబిన్ పరీక్షలు చేసి రక్తం తక్కువ ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి ప్రతినిధి కల్యాణ్‌కుమార్, బస్తీ అధ్యక్షుడు ఫకీరయ్య యాదవ్, బీజేఆర్ నగర్ అధ్యక్షుడు బి.కుమార్ మాదిగ, నిర్వాహక సంస్థల ప్రతినిధులు నర్సింహమూర్తి, సదాశివరెడ్డి, క్యాంపు కోఆర్డినేటర్ బి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఏటీఎంను పగులగొట్టేందుకు ప్రయత్నిస్తున్న దుండగులు

ఏటీఎంను ధ్వంసం చేసేందుకు యత్నం

- ఒకరి అరెస్ట్.. పరారీలో మరొకరు

బంజారాహిల్స్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏటీఎంను పగులగొట్టేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పీఎస్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బల్కంపేటకు చెందిన పార్ల మహేష్ కొటక్ మహీంద్రా బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. ఈ 15న అతడు విధుల్లో ఉండగా రాత్రి 10.10 గంటలకు హెడ్ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది. శ్రీనగర్‌కాలనీలోని ఏటీఎంను పగులగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడంతో అక్కడకు వెళ్లాడు. ఏటీఎంను పరిశీలించగా పగులగొట్టేందుకు ప్రయత్నించినట్లు అనుమానం వచ్చింది. సీసీ కెమెరాను పరిశీలించిన మహేష్ సమీపంలోని పార్కు వద్ద ఉన్న నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయగా ఒకడు పారిపోయాడు. నిందితుడిని పోలీసులకు అప్పగించగా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పర్వేజ్‌గా గుర్తించి కేసు నమోదు చేశారు.


జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు అరుదైన గౌరవం

చిక్కడపల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తొడుపునూరి అమర్‌నాథ్‌గౌడ్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్‌లో చోటు దక్కింది. శనివారం రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ అమర్‌నాథ్‌గౌడ్ అందిస్తున్న న్యాయసేవలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఆయన 2017 నుంచి 2021 వరకు హైదరాబాద్‌లోని హైకోర్టులో.. 2021 నుంచి త్రిపుర హైకోర్టులో సేవలందిస్తున్నారు. అనేక కేసుల పరిష్కారంలో ఆయన చూపిన అసాధారణ ప్రతిభ కారణంగా ఆయనకు ఈ అవార్డు దక్కిందని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ఎల్‌ఆర్‌ఎస్'ను రద్దు చేయాలి

- బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గం

పంజాగుట్ట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 'ఎల్‌ఆర్‌ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) రద్దు.. కాంగ్రెస్ ముద్దు' అంటూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ అనుమతితో వేసిన లే అవుట్లలో మిగిలిన ఖాళీ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. పేద, మధ్య తరగతి ప్రజలు పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు, ఇళ్లు కొనుగోలు చేస్తే వివిధ కారణాలతో వారిని వేధిస్తున్నారని.. హైడ్రా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్లాట్లు, ఇళ్ల కొనుగోలు సమయంలో వినియోగదారులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సూచించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.యాదమ్మ, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్, కోశాధికారి కె.లక్ష్మి గోపాల్, కోర్ కమిటీ సభ్యులు సరళాదేవి, ఎండీ సర్వర్ పాషా, శివప్రసాద్, లీగల్ అడ్వైజర్ గౌరీ శంకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, ఎ.నాగరాజు, శిరీషారెడ్డి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- పర్వత్‌నగర్ యూపీహెచ్‌సీ వైద్యురాలు షాలిని

ఇంటర్వ్యూ



మోతినగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే తమ లక్ష్యమని పర్వత్‌నగర్ యూపీహెచ్‌సీ వైద్యురాలు షాలిని పేర్కొన్నారు. సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారన్నారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారు.

రోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు?

రోజూ 100 నుంచి 120 మంది వరకు ఔట్‌పేషెంట్లు (ఓపీ) వస్తుంటారు. వారికి సాధారణ వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తాం. వ్యాధి తీవ్రతను బట్టి కొంతమందిని ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుంటాం.

గర్భిణులకు ఎలాంటి సేవలందుతున్నాయి?

24 గంటలపాటు ప్రసూతి సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రతినెలా 15 నుంచి 20 వరకు సాధారణ కాన్పులు జరుగుతున్నాయి. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం వరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసి అవసరమైన సూచనలు చేస్తున్నాం.

పిల్లలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ ఎలా కొనసాగుతుంది?

అప్పుడే పుట్టిన పసికందు నుంచి ఐదేళ్ల వయసు ఉన్న చిన్నారులకు అన్ని రకాల వ్యాక్సిన్‌లను ఉచితంగా ఇస్తున్నాం.

ఆస్పత్రిలో మందుల కొరత ఉన్నదా?

ప్రస్తుతం మందుల కొరత సమస్య లేదు. ఓపీ రోగులతోపాటు బీపీ, షుగర్, టీబీ, కుష్టు వ్యాధిగ్రస్తులకు ఉచితంగానే ప్రతినెలా మందులు అందజేస్తున్నాం.

మానసిక రోగులకు ఎలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయి?

చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు మానసిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. అవసరమైన వారికి మందులు అందజేస్తున్నాం.

సిబ్బంది కొరత ఉందా?

సిబ్బంది కొరత ఉంది. అయితే ఆ ప్రభావం రోగులపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రస్తుం ఒక ల్యాబ్ టెక్నీషియన్, నాలుగు స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో భర్తీ చేస్తారని భావిస్తున్నా.


ట్రోఫీతో అఖిల్

హైదరాబాద్ రేసర్ అఖిల్‌కు అగ్రస్థానం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): ఆర్‌పీఎల్ ఇండియా రేసింగ్ ఫెస్టివల్‌లో భాగంగా జరిగిన ఫార్ములా-4 రేసింగ్ పోటీల్లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ రేసర్ అఖిల్ తొలిరోజు పోటీల్లో విజేతగా నిలిచి ట్రోఫీ దక్కించుకున్నాడు. శనివారం కోయంబత్తూరులో జరిగిన తొలి రేసును హైదరాబాద్ రేసర్ అఖిల్ 26 నిమిషాల 15 సెకన్లలో పూర్తి చేశాడు. రుహాన్ (రాయల్ బెంగాల్ టైగర్స్) ద్వితీయ స్థానం, హాడి నొవాహ్ (చెన్నై టర్బో రైడర్స్) తృతీయ స్థానంలో నిలిచారు.

నేడు అష్టలక్ష్మి ఆలయంలో రంగాచార్య 20వ స్మారక పురస్కారాల ప్రదానం

హైదరాబాద్‌సిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మరింగంటి శ్రీరంగాచార్య 20వ స్మారక పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు కొత్తపేట్‌లోని అష్టలక్ష్మి ఆలయంలో జరగనుందని నిర్వాహకులు విజయసారథి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిదండి దేవనాథ రామానుజ జీయరు స్వామి, డాక్టర్ ఎన్‌వీ.రంగరామానుజాచార్యులు పాల్గొంటారని, ఉత్తమ సంస్కృత పండిత పురస్కారాన్ని సముద్రాల శఠగోపాచార్యులు అందుకుంటారని పేర్కొన్నారు. పురస్కార ప్రదానంతో పాటు గ్రంథాలు, ఆడియోల ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న సోమలింగేశ్వర నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

కబ్జాదారుడి బారినుంచి కాపాడండి

- మా ప్లాట్ల విషయంలో ఏ మంత్రీ జోక్యం చేసుకోలేదు
- సోమలింగేశ్వర నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

పంజాగుట్ట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తమ ప్లాట్లను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న వ్యక్తి బారి నుంచి తమను కాపాడి న్యాయం చేయాలని హయత్‌నగర్‌లోని సోమలింగేశ్వరనగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తమ ప్లాట్ల విషయంలో నల్గొండ జిల్లాకు చెందిన ఏ మంత్రీ జోక్యం చేసుకోలేదని అసోసియేషన్ అధ్యక్షుడు టి.చెంచల్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎంవీ రావు పేర్కొన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సర్వే నెంబర్లు 180, 187లలో ఉన్న సుమారు 9.20 ఎకరాల స్థలంలో పట్టాదార్లు వేసిన వెంచర్‌లో 101 ప్లాట్లను రిజిస్టర్డ్‌సేల్ డీడ్ ద్వారా 1983-1986 మధ్య కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2004లో వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి తమకు ప్లాట్లు అమ్మిన వారితో కుమ్మక్కై దీనిని వ్యవసాయ భూమిగా చూపించి రెండోసారి కొనుగోలు చేశాడన్నారు. తమ ప్లాట్లను కబ్జా చేయాలని చూస్తున్న సురేందర్‌రెడ్డి నుంచి తమకు రక్షణ కల్పించాలని, తమ ప్లాట్లను తమకు దక్కేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

అమీర్‌పేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట సైంటిఫిక్ కాలనీలోని వీరాంజనేయస్వామి-శ్రీ సాయి మణికంఠ ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ చేశారు. సురేష్, రాహుల్ ఆధ్వర్యంలో, అరుణ్ గురుస్వామి ఈ మహాపడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇక్కడ సెప్టెంబరు 20న నిత్యన్నదానం కార్యక్రమంతో ప్రారంభమైన అయ్యప్ప పూజలు నిరంతరం కొనసాగుతున్నాయి. మహాపడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారణ 41 రోజుల పాటు ఎంతో నిష్ఠతో స్వామి వారిని పూజించే గొప్ప పుణ్య కార్యమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కుందారం ప్రభాకర్ చారి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, నాయకులు అశోక్ యదవ్, కూతురు నర్సింహ, గిరి యాదవ్, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మహాపడిపూజలో అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

ఉదయం బాలుడి కిడ్నాప్..
సాయంత్రానికి ఆచూకీ లభ్యం

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఘటన
- తండ్రి పక్కలోని ఐదేళ్ల బాలుడిని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తండ్రి వద్ద పడుకున్న ఐదేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. కాగా, సాయంత్రానికి బాలుడి ఆచూకీని పోలీసులు కనుగొని తండ్రికి అప్పగించడంతో కిడ్నాప్ ఉదంతం సుఖాంతమైంది. పరారీలో ఉన్న కిడ్నాపర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సికింద్రాబాద్ జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన అనిల్ కుమార్ జీవనోపాధి కోసం నగరానికి వచ్చి గుడిమల్కాపూర్‌లో ఉంటున్నాడు. ఇతనికి భార్య, పిల్లలు ఉన్నారు. నిజామాబాద్‌లో బంధువు చనిపోవడంతో అనిల్ తన ఐదేళ్ల కుమారుడిని తీసుకొని చావుకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో శుక్రవారం రాత్రి రాయచూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి తెల్లవారుజామున 5 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగారు. ఆ సమయంలో గుడిమల్కాపూర్‌కు బస్సులు ఉండవని భావించిన తండ్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబరు 1లో కుమారుడిని పక్కన వేసుకొని పడుకున్నాడు. ఉదయం లేచి చూసేసరికి కుమారుడు కనిపించకపోవడంతో రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. "రైల్వే పోలీసులు వెంటనే బాలుడి కోసం గాలింపు ప్రారంభించారు. అదే విధంగా రైల్వే స్టేషన్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, గుర్తుతెలియని ఓ వ్యక్తి బాలుడిని తీసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. కెమెరా ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టగా కిడ్నాప్ అయిన బాలుడు సాయంత్రం బోయగూడలో ఒంటరిగా తిరుగుతూ కనిపించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న కిడ్నాపర్ కోసం గాలిస్తున్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

యూసుఫ్‌గూడ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ, షేక్‌పేట డివిజన్‌లకు చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అందజేశారు. శనివారం కృష్ణానగర్ లేబర్ అడ్డా వద్ద 19 మందికి రూ.19 లక్షల విలువ గల చెక్కులను కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ఐ.నర్సింగ్‌దాస్, నాయకులు ప్రదీప్‌కుమార్, బసవరాజు, శరత్, బాబీ, అజర్, గణేస్, ఖైసర్ జహాన్, గీతాగౌడ్, అమ్మాజీ, స్రవంతి, అరుణ, రమాదేవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల సమీక్షలో నీలిమ


కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కోట నీలిమ

అమీర్‌పేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో సనత్‌నగర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ కోట నీలిమ పాల్గొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధ్యక్షతన మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర అమరావతి పార్లమెంట్ నియోజకవర్గ పర్యవేక్షలుగా ఉన్న కోట నీలిమ ఆయనకు నివేదిక అందజేశారు. ఈ మేరకు మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని కేసీ వేణుగోపాల్ సూచించినట్లు నీలిమ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయవాదులకు రక్షణ చట్టం అవసరం

- ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న బొమ్మగాని ప్రభాకర్

ఖైరతాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పౌర హక్కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై బెదిరింపులు, దాడులు, వేధింపులు శోచనీయమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. శనివారం లక్డీకాపూల్‌లోని హాంప్షైర్ ప్లాజాలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) గ్రేటర్ హైదరాబాద్ నగర 7వ మహా సభలు ప్రారంభమయ్యాయి. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు చెందిన న్యాయవాదులు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ చట్టం అవసరమని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. న్యాయవాదులకు సంక్షేమ నిధులు అందించడంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. టీచర్స్ ఎమ్మెల్సీల మాదిరిగా న్యాయవాదులకు సైతం ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వాలన్నారు. జిల్లా మాజీ జడ్జి నడింపల్లి ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం కోసం శిక్షణ అకాడమీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐఏఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏవీ కృష్ణారావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ అధ్యక్షుడు వై.కొండల్‌రెడ్డి, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, నాంపల్లి బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వసంత్ కుమార్, గోవర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఫ్రెషర్స్ పార్టీలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ఉత్సాహంగా 'హ్యామ్స్‌టెక్' ఫ్రెషర్స్ పార్టీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వినూత్నమైన ఫ్యాషన్‌లను చూపుతూనే, తమదైన సృజనాత్మకతను ప్రదర్శిస్తూ హ్యామ్స్‌టెక్ కాలేజీ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో ఇండో- వెస్ట్రన్ ఫ్యూజన్ నేపథ్యంతో విద్యార్థినులు వస్త్రధారణ చేసి వేడుకలకు సరికొత్త అందాన్ని తీసుకువచ్చారు. వేడుకల్లో భాగంగా కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, ఫ్యాషన్ షో ఆకట్టుకున్నాయి.

రహ్మత్‌నగర్ డివిజన్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

- యూసుఫ్‌గూడ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి)



ఒరిగిన చెట్టు.. పొంచి ఉంది ప్రమాదం


బంజారాహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ మార్గ్‌లో ఓ వృక్షం రోడ్డుపైకి ఒరిగి ఉండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



బక్కని నర్సింహులుతో వల్లారపు శ్రీనివాస్ తదితర టీడీపీ నాయకులు

టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి: బక్కని

సికింద్రాబాద్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి సమష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు పిలుపునిచ్చారు. శనివారం తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ సీనియర్ నాయకుడు వల్లారపు శ్రీనివాస్ నివాసానికి వచ్చారు. ఒకప్పుడు టీడీపీకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితి, కేడర్, పార్టీ అభిమానుల గురించి చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలోకి రావడాన్ని స్ఫూర్తిగా తీసుకుని సికింద్రాబాద్‌లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేయాలని వల్లారపు శ్రీనివాస్‌కు ఆయన సూచించారు. పార్టీ సీనియర్ నాయకుడు జీవీ కృష్ణ, చిరంజీవి, రాజు, శశిరేఖ, కట్టా రాములు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న శైలజారెడ్డి

ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మారేడుపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలని శైలజా ఆర్యన్ ఫౌండేషన్ ఫౌండర్ శైలజారెడ్డి సూచించారు. శనివారం పికెట్ ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ కంటోన్మెంట్ సికింద్రాబాద్ శాఖ సహాయ సహకారాలతో నిర్వహించిన కార్యక్రమానికి శైలజారెడ్డి పాల్గొని వంద మంది విద్యార్థులకు నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా శాలజారెడ్డి మాట్లాడుతూ... ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తోడ్పాటు అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వీరలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థికి కళ్లజోడు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధి ప్రదీప్

విద్యార్థులకు కంటి పరీక్షలు

చిలకలగూడ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ దూద్‌బావిలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పుష్పగిరి విట్రో రెటీనా ఇనిస్టిట్యూట్ వైద్యులు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ల జోళ్లు అందజేశారు. క్లబ్ ప్రతినిధి ప్రదీప్ మాట్లాడుతూ, సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తినడానికి అవసరమైన ప్లేట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున రెడ్డి, టీచర్లు మల్లీశ్వరి, నాగశృతి, హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ దినోత్సవం

మారేడుపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులలో రెటినోపతి సమస్యను అధిగమించడానికి ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం అని పుష్పగిరి విట్రియో రెటినా ఇనిస్టిట్యూట్ ఆస్పత్రి ఛైర్మన్ గోవింద్ హరి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్‌మైదానం వద్ద పుష్పగిరి విట్రియో రెటినా ఇనిస్టిట్యూట్ అధ్వర్యంలో ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. నెలలు నిండకముందే జన్మించిన చిన్నారులతో పాటు పుట్టినప్పుడు రెండు కిలోల కంటే తక్కువ బరువు ఉన్న వారికి కంటి పొర సమస్య ఏర్పడే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. వారికి వెంటనే స్క్రీనింగ్ చేసి చికిత్స చేయడం ద్వారా సమస్య ను పరిష్కరించవచ్చున్నారు. వైద్యురాలు కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

రంగాచార్య స్మారక పురస్కారాల ప్రదానం నేడు

హైదరాబాద్‌సిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మరింగంటి శ్రీరంగాచార్య 20వ స్మారక పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు కొత్తపేట్‌లోని అష్టలక్ష్మి ఆలయంలో జరగనుందని నిర్వాహకులు విజయసారథి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిదండి దేవనాథ రామానుజ జీయరు స్వామి, డాక్టర్ ఎస్వీ.రంగరామానుజాచార్యులు పాల్గొంటారని, ఉత్తమ సంస్కృత పండిత పురస్కారాన్ని సముద్రాల శఠగోపాచార్యులు అందుకుంటారని పేర్కొన్నారు. పురస్కార ప్రదానంతో పాటు గ్రంథాలు, ఆడియోల ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న బొమ్మగాని ప్రభాకర్

న్యాయవాదులకు రక్షణ చట్టం అవసరం

● ఐఏఎల్ జాతీయప్రధాన కార్యదర్శి ప్రభాకర్

ఖైరతాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పౌర హక్కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై బెదిరింపులు, దాడులు, వేధింపులు శోచనీయమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. శనివారం లక్డీకాపూల్‌లోని హాంప్షైర్ ప్లాజాలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) గ్రేటర్ హైదరాబాద్ నగర 7వ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు చెందిన న్యాయవాదులు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ చట్టం అవసరమని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. న్యాయవాదులకు సంక్షేమ నిధులు అందించడంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. టీచర్స్ ఎమ్మెల్సీల మాదిరిగా న్యాయవాదులకు సైతం ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వాలన్నారు. జిల్లా మాజీ జడ్జి నడింపల్లి ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం కోసం శిక్షణ అకాడమీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐఏఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏవీ కృష్ణారావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ అధ్యక్షుడు వై.కొండల్‌రెడ్డి, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, నాంపల్లి బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వసంత్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

విధేయతకు పట్టం..

గుమ్మడి వెన్నెలకు ' తెలంగాణ సాంస్కృతిక సారథి' సారథ్యం



సికింద్రాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె డాక్టర్ గుమ్మడి వెన్నెలను తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్‌గా నియమించడాన్ని 'విధేయతకు పట్టం'గా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా వెన్నెలను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. విద్య, సాహితీ, సాంస్కృతిక, కళా రంగాలలో నిష్ణాతురాలైన వెన్నెల ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీకి దిగడం తొలిసారైనప్పటికీ ఎన్నికల్లో గెలుపు కోసం శతవిధాల యత్నించారు. పలువురు సీనియ ర్ నాయకులు సహకరించకపోయినా, కలిసి వచ్చిన కొందరు నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉస్మానియా వర్సిటీ నుంచి కొంద రు విద్యార్థులు, కళాకారులు వెన్నెలకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. అయితే గోషామహల్ మినహా గ్రేటర్‌లోని అన్ని సీట్లను కైవసం చేసుకున్న అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ నియోజక వర్గాన్ని కూడా గెలుచుకుంది. దివంగత శాసనసభ్యుడు జి.సాయన్న కుమార్తె లాస్య నందిత కారు గుర్తుపై విజయం సాధించగా, బీజేపీ అభ్యర్థి ఎన్.శ్రీగణేశ్ రెండో స్థానంలో, కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల మూడోస్థానంలో నిలిచారు.

ఓడిపోయినా మనోనిబ్బరం కోల్పోకుండా..

ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ వెన్నెల మనోనిబ్బరం కోల్పోకుండా, పార్టీకి విధేయురాలిగా ఉంటూ కంటోన్మెంట్ ప్రజల్లో కలియ తిరుగుతూ ముందుకు సాగారు. బీఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో రెట్టించిన ఉత్సాహంతో కంటోన్మెంట్‌లో పర్యటించారు. అన్ని వార్డుల ముఖ్య నాయకులు, ప్రజలతో సమావేశాలు నిర్వహించి, కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాల మొదలు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వాటి పరిష్కారానికి రేవంత్‌రెడ్డి సైతం చొరవ చూపారు.

లాస్య నందిత హఠాన్మరణంతో ఉప ఎన్నిక..

కొద్ది రోజులకే కంటోన్మెంట్ సిట్టింగ్ శాసనసభ్యురాలు లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో హఠాన్మరణం చెందడంతో కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక అనివార్యమైంది. కొద్ది నెలల ముందు జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన వెన్నెలనే ఉప ఎన్నికల్లో కూడా హస్తం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతారని అంతా భావించారు. పైగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, సోనియా గాంధీ, ప్రియాంక, రాహుల్‌గాంధీ తదితరుల ఆశీస్సులు కూడా ఉండటంతో వెన్నెల అభ్యర్థిత్వం ప్రకటించడం నామమాత్రమేనని అన్ని రాజకీయ పార్టీల నేతలు అనుకున్నారు. అయితే గ్రేటర్‌లో ఒక్క సీటు కూడా గెలవక పోవడంతో, అనూహ్యంగా వచ్చిన ఉప ఎన్నికను సద్వినియోగం చేసుకుని కంటోన్మెంట్‌ను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవాలని రేవంత్‌రెడ్డి నిశ్చయించుకున్నారు. దీనిలో భాగంగా మల్కాజిగిరి మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హన్మంతరావును రంగంలోకి దింపారు. దివంగత శాసనసభ్యులు సాయన్న మరో కుమార్తె, దివంగత సిట్టింగ్ శాసనసభ్యురాలు లాస్య నందిత సోదరి నివేదితను హస్తం గూటిలో చేర్చుకునేందుకు యత్నించారు. అయితే నివేదిత నుంచి, ఆమె కుటుంబ సభ్యుల నుంచి సానుకూల స్పందన రాలేదు. దాంతో రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మైనంపల్లి రూట్ మార్చారు. బీజేపీ నుంచి ఉప ఎన్నికలో బరిలో దిగేందుకు సన్నద్ధమై, మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్న ఎన్.శ్రీగణేశ్‌తో మంతనాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచే రాజకీయ ఓనమాలు నేర్చుకున్న శ్రీగణేశ్ ఈ ఆఫర్‌ను వదులుకోకుండా హస్తం గూటికి చేరారు. రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీగణేశ్ బరిలో దిగారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి..

వెన్నెలకు అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర పార్టీల నాయకులు సైతం మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. అయితే శ్రీగణేశ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించే ముందు వెన్నెలను పిలిచి మాట్లాడిన రేవంత్‌రెడ్డి 'గద్దర్ కుమార్తె అంటే నా కుమార్తెతో సమానం.. నీకు న్యాయం జరుగుతుంది' అని హామీ ఇచ్చారు. దీంతో ఆమె కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ, రేవంత్‌రెడ్డి ఆదేశాలను పాటించారు. అటు లోక్‌సభ ఎన్నికలు, ఇటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఒకేసారి కావడంతో... కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి, కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ అభ్యర్థి ఎన్.శ్రీగణేశ్‌లకు మద్దతుగా వెన్నెల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేశారు. ఉప ఎన్నికలు ముగిసిన తర్వాత వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ నుంచి.. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి మంచి బహుమతి తప్పకుండా వస్తుందని ఆమె కుటుంబ సభ్యులతోపాటు అనుచరులు విశ్వసిస్తూ వచ్చారు. వారంతా అనుకున్నట్టే 'విధేయతకు పట్టం'గా వెన్నెలకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ పదవి దక్కడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని వెన్నెల సన్నిహితులు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు



రసూల్‌పురాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బోయినపల్లిలో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కంటోన్మెంట్‌కు రూ. 303 కోట్లు కేటాయింపుపై హర్షం

● సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల క్షీరాభిషేకం

సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, నవంబరు 16(ఆంధ్ర జ్యోతి): గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి చొరవ చూపుతున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు కంటోన్మెంట్ కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశాయి. రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ కేటాయించిన భూములకు బదులుగా 303 కోట్ల రూపాయిల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ ఖజానాలో జమ చేయకుండా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి వెచ్చించడం చరిత్రలో ఇదే తొలిసారిగా పేర్కొంటూ బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ వద్ద కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, నాయకులు ముప్పిడి మధుకర్, బల్వంత్‌రెడ్డి, ముకేష్, రాగీరు ఆనంద్‌కుమార్‌గౌడ్, అజయ్, సదానంద్ తదితరులు మిఠాయిలు పంచి పెట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంతో పాటు మంత్రి పొ న్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి శ్రీగణేశ్ కృషి : శ్యాంసన్ రాజు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేశ్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్‌రాజు అన్నారు. మంచినీటి సరఫరా మెరుగుకు ఇటీవలే అదనపు పరిమాణం నీటిని విడుదల చేయడానికి అంగీకరించిన ముఖ్యమంత్రి.. తాజాగా 303 కోట్ల రూపాయిలతో కంటోన్మెంట్ అభివృద్ధికి పాటు పడనున్నారని ఆయన చెప్పారు. కంటోన్మెంట్ 2వ వార్డులో శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీగణేశ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు శ్రీహరి, వినోద్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బొల్లారంలో జయప్రకాష్ ఆధ్వర్యంలో ..

బొల్లారంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొని సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రెజిమెంటల్ బజార్‌లో..

రెజిమెంటల్‌బజార్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కం టోన్మెంట్ అభివృద్ధికి రూ. 303 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణే శల చిత్రపటాలకు శనివారం మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లో క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ బాబూరావు ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు అల్లాడి గౌరీశంకర్, నందికంటిలు క్షీరాభిషేకం చేశారు.



పాలాభిషేకం చేస్తున్న బాబూరావు, గౌరీశంకర్, రవి తదితరులు

ఘనంగా 17వ గ్రాడ్యుయేషన్ డే

తార్నాక, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఓయూలోని ఆంధ్ర మహిళా సభ స్కూల్ ఆఫ్ ఇన్‌ఫార్మటిక్స్ సెమినార్ హాల్లో శనివారం కళాశాల యాజమాన్యం 17వ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించింది. కళాశాల స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని 2022-24 విద్యా సంవత్సరానికి చెందిన ఎంబీఏ విద్యార్థులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఓయూ సివిల్ ఇంజనీరింగ్ కాలేజీ విభాగాధిపతి డా. కేఎల్ రాధిక ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆశయాన్ని ప్రతిబింబించేవిదంగా ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులకు వెనుకడగు వేయకుండా ఏకాగ్రత, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె. విజయలక్ష్మి, బేకమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ సీఎఫ్ ఓ డా. ఎస్. కిషోర్, కళాశాల సెక్రటరీ వై. సత్యనారాయణ పాల్గొన్నారు.



ఎంబీఏ విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేస్తున్న ఓయూ సివిల్ ఇంజనీరింగ్ కాలేజీ విభాగాధిపతి డా. కేఎల్ రాధిక

'ఎల్‌ఆర్‌ఎస్'ను రద్దు చేయండి

●బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

పంజాగుట్ట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 'ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) రద్దు.. కాంగ్రెస్ ముద్దు' అంటూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ అనుమతితో వేసిన లే అవుట్లలో మిగిలిన ఖాళీ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. పేద, మధ్య తరగతి ప్రజలు పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు, ఇళ్లు కొనుగోలు చేస్తే వివిధ కారణాలతో వారిని వేధిస్తున్నారని.. హైడ్రా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్లాట్లు, ఇళ్ల కొనుగోలు సమయంలో వినియోగదారులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సూచించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.యాదమ్మ, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్, కోశాధికారి కె.లక్ష్మి గోపాల్, కోర్ కమిటీ సభ్యులు సరళాదేవి, ఎండీ సర్వర్ పాషా, శివప్రసాద్, లీగల్ అడ్వైజర్ గౌరీ శంకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, ఎ.నాగరాజు, శిరీషారెడ్డి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గం



చర్చి నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రేష్మి పెరుమాళ్

చర్చీల వద్ద అప్రమత్తత అవసరం

అడ్డగుట్ట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): చర్చీల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని నార్త్‌జోన్ డీసీపీ రేష్మి పెరుమాళ్ సూచించారు. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్చీల భద్రతపై సీఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో చర్చీల నిర్వాహకులతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నార్త్ జోన్ డీసీపీ రేష్మి పెరమాళ్ మాట్లాడుతూ, సికింద్రాబాద్ పరిధిలో ఉన్న అన్ని చర్చీల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులెవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చర్చీల నిర్వాహకులకు సూచించారు. ప్రతి చర్చి వద్ద సీసీ కెమెరాలు బిగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మీ చర్చీలకు మీరే బాధ్యత వహిస్తే.. మీకు తాము రక్షణ ఇస్తామన్నారు. అదే విధంగా మాదక ద్రవ్యాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గోపాలపురం డివిజన్ ఏసీపీ సుబ్బయ్య, తుకారాంగేట్ సీఐ శంకర్ నాయక్‌తో పాటు నార్త్‌జోన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్, సీఐ రామకృష్ణ

అప్పుల పాలై చోరీల బాట

● నిందితుడి అరెస్టు.. రూ.10 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

మారేడుపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి అప్పుల పాలైన ఓ వ్యక్తి దొంగగా మారాడు. పగటి పూట తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని 15 రోజుల వ్యవధిలో రెండు దొంగతనాలకు పాల్పడ్డాడు. కార్ఖానా పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రూ.10 లక్షల విలువైన ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఏసీపీ రమేష్, కార్ఖానా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం... బోయినపల్లికి చెందిన కల్యాణ్ కుమార్ (30) కొరియర్ బాయ్‌గా పని చేసేవాడు. 26వ ఏట అనారోగ్యానికి గురి కావడంతో అప్పులు పాలయ్యాడు. ఇదే క్రమంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి మరింత అప్పుల పాలయ్యాడు. ఈ నేపథ్యంలో దొంగతనం ప్రవృత్తిగా ఎంచుకొని ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నాడు. ఇటీవల కార్ఖానాలోని చోలీస్ రెసిడెన్సీలో దొంగతనానికి పాల్పడటంతో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కల్యాణ్ కుమార్‌ను నిందితుడిగా గుర్తించారు. పోలీసుల విచారణలో ఇతను అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో కూడా చోరీ చేసినట్టు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి రూ.10 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

ఉదయం బాలుడి కిడ్నాప్..

సాయంత్రానికి ఆచూకీ లభ్యం

● సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఘటన

●తండ్రి పక్కలోని ఐదేళ్ల బాలుడిని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి

● సాంకేతిక ఆధారాలతో బాలుడిని రక్షించిన పోలీసులు

● కిడ్నాపర్ కోసం పోలీసుల గాలింపు



బాలుడిని రైల్వే స్టేషన్ నుంచి బయటకు తీసుకెళ్తున్న కిడ్నాపర్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తండ్రి వద్ద పడుకున్న ఐదేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. కాగా, సాయంత్రానికి బాలుడి ఆచూకీని పోలీసులు కనుగొని తండ్రికి అప్పగించడంతో కిడ్నాప్ ఉదంతం సుఖాంతమైంది. పరారీలో ఉన్న కిడ్నాపర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన అనిల్ కుమార్ జీవనోపాధి కోసం నగరానికి వచ్చి గుడిమల్కాపూర్‌లో ఉంటున్నాడు. ఇతనికి భార్య, పిల్లలు ఉన్నారు. నిజామాబాద్‌లో బంధువు చనిపోవడంతో అనిల్ తన ఐదేళ్ల కుమారుడిని తీసుకొని చావుకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో శుక్రవారం రాత్రి రాయచూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి తెల్లవారుజామున 5 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగారు. ఆ సమయంలో గుడిమల్కాపూర్‌కు బస్సులు ఉండవని భావించిన తండ్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబరు 1లో కుమారుడిని పక్కన వేసుకొని పడుకున్నాడు. ఉదయం లేచి చూసేసరికి కుమారుడు కనిపించకపో వడంతో రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రైల్వే పోలీసులు వెంటనే బాలుడి కోసం గాలింపు ప్రారంభించారు. అదే విధంగా రైల్వే స్టేషన్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, గుర్తుతెలియని ఓ వ్యక్తి బాలుడిని తీసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. కెమెరా ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టగా కిడ్నాప్ అయిన బాలుడు సాయంత్రం బోయగూడలో ఒంటరిగా తిరుగుతూ కనిపించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న కిడ్నాపర్ కోసం గాలిస్తున్నారు.



జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు అరుదైన గౌరవం

చిక్కడపల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తొడుపునూరి అమర్‌నాథ్‌గౌడ్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్‌లో చోటు దక్కింది. శనివారం రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ అమర్‌నాథ్‌గౌడ్ అందిస్తున్న న్యాయసేవలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఆయన 2017 నుంచి 2021 వరకు హైదరాబాద్‌లోని హైకోర్టులో.. 2021 నుంచి త్రిపుర హైకోర్టులో సేవలందిస్తున్నారు. అనేక కేసుల పరిష్కారంలో ఆయన చూపిన అసాధారణ ప్రతిభ కారణంగా ఆయనకు ఈ అవార్డు దక్కిందని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.